# 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలు

1. కిందివాటిలో పంచాయతీలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?
1) 73 2) 74 3) 69 4) 42

2. మున్సిపాలిటీలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?
1) 73 2) 74 3) 42 4) 44

3. 73, 74 రాజ్యాంగ సవరణలు లోక్‌సభలో ఎప్పుడు ఆమోదం పొందాయి?
1) 1992, డిసెంబరు 22 2) 1992, డిసెంబరు 23
3) 1992, డిసెంబరు 21 4) 1992, డిసెంబరు 24

4. 73, 74 రాజ్యాంగ సవరణలు రాజ్యసభలో ఎప్పుడు ఆమోదం పొందాయి?
1) 1992, డిసెంబరు 22 2) 1992, డిసెంబరు 23
3) 1992, డిసెంబరు 21 4) 1992, డిసెంబరు 24

5. 1993, ఏప్రిల్ 20న 73, 74 రాజ్యాంగ సవరణలపై సంతకం చేసిన రాష్ట్రపతి ఎవరు?
1) శంకర్‌దయాళ్ శర్మ 2) ఆర్. వెంకట్రామన్
3) కె.ఆర్. నారాయణన్ 4) జైల్‌సింగ్

6. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993, ఏప్రిల్ 24 2) 1993, జూన్ 1
3) 1993, జనవరి 1 4) 1993, ఏప్రిల్ 23

7. 74వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993, జనవరి 1 2) 1993, ఏప్రిల్ 24
3) 1993, ఏప్రిల్ 23 4) 1993, జూన్ 1

8. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 21 2) ఏప్రిల్ 20 3) ఏప్రిల్ 24 4) జనవరి 26

9. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో కింది ఏ భాగాన్ని చేర్చారు?
1) IX 2) X 3) XI 4) XII

10. రాజ్యాంగంలో IX 'ఎ' భాగాన్ని ఏ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
1) 73 2) 74 3) 69 4) 88

11. 73వ రాజ్యాంగ సవరణ చట్టం రాజ్యాంగంలో ఎన్నో షెడ్యూల్‌ను చేర్చింది?
1) 9వ 2) 10వ 3) 11వ 4) 12వ

12. 74వ రాజ్యాంగ సవరణ చట్టం రాజ్యాంగంలో ఎన్నో షెడ్యూల్‌ను చేర్చింది?
1) 9వ 2) 10వ 3) 11వ 4) 12వ

13. 11వ షెడ్యూల్‌లో ఎన్ని విధులను చేర్చారు?
1) 18 2) 19 3) 28 4) 29

**14.** 12వ షెడ్యూల్‌లో చేర్చిన విధుల సంఖ్య ఎంత?

1) 18 2) 19 3) 28 4) 29

**15.** 11వ షెడ్యూల్‌లో పంచాయతీల విధులకు సంబంధించి చేర్చిన రాజ్యాంగ ప్రకరణ ఏది?

1) 243 A 2) 243 B 3) 243 G 4) 243 W

**16.** 12వ షెడ్యూల్‌లో మున్సిపాలిటీల విధులకు సంబంధించి చేర్చిన రాజ్యాంగ ప్రకరణ ఏది?

1) 243 W 2) 243 G 3) 243 H 4) 243 I

**17.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి ఏయే ప్రకరణలను చేర్చారు?

1) 243 నుంచి 243 O 2) 243 నుంచి 243 ZG
3) 243 P నుంచి 243 ZG 4) 243 A నుంచి 243 O

**18.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి ఎన్ని ప్రకరణలను చేర్చారు?

1) 16 2) 19 3) 17 4) 18

**19.** 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి కొత్తగా ఏయే ప్రకరణలను చేర్చారు?

1) 243 నుంచి 243 O 2) 243 నుంచి 243 ZG
3) 243 P నుంచి 243 ZG 4) 243 A నుంచి 243 O

**20.** 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి కొత్తగా ఎన్ని ప్రకరణలను చేర్చారు?

1) 20 2) 16 3) 17 4) 19

**21.** ఏ ప్రధాని కాలంలో 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందాయి?

1) రాజీవ్ గాంధీ 2) వి.పి. సింగ్ 3) దేవెగౌడ 4) పి.వి. నరసింహారావు

**22.** కిందివారిలో 64, 65 రాజ్యాంగ సవరణ బిల్లులను (పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి) 1989 లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రధాని ఎవరు?

1) రాజీవ్ గాంధీ 2) వి.పి. సింగ్ 3) ఇందిరా గాంధీ 4) పి.వి. నరసింహా రావు

**23.** కిందివాటిలో గ్రామసభకు సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

1) 73 2) 74 3) 73, 74 4) 42

**24.** జిల్లా ప్రణాళికా కమిటీకి సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

1) 73 2) 74 3) 73, 74 4) ఏదీకాదు

**25.** మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీకి సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం (మహానగర ప్రణాళిక కమిటీ) ఏది?

1) 74 2) 73 3) 73, 74 4) 69

**26.** కిందివాటిలో గ్రామసభకు సంబంధించిన రాజ్యాంగ ప్రకరణ ఏది?

1) 243 A 2) 243 B 3) 243 C 4) 243 D

**27.** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన రాజ్యాంగ ప్రకరణ ఏది?

1) 243 B 2) 243 K 3) 243 I 4) 243 C

**28.** పంచాయతీలు, మున్సిపాలిటీల కాలపరిమితికి సంబంధించిన రాజ్యాంగ ప్రకరణలు ఏవి?

1) 243 F, 243 V 2) 243 E, 243 U 3) 243 G, 243 W 4) 243 D, 243 T

29. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సీట్ల రిజర్వేషన్‌కి సంబంధించిన రాజ్యాంగ ప్రకరణలు ఏవి?

1) 243 F, 243 V
2) 243 C, 243 R
3) 243 D, 243 T
4) 243 G, 243 W

30. కిందివాటిలో పంచాయతీలు, మున్సిపాలిటీల నిర్మాణానికి సంబంధించిన రాజ్యాంగ ప్రకరణలు ఏవి?

1) 243 F, 243 V
2) 243 C, 243 R
3) 243 D, 243 T
4) 243 G, 243 W

31. పంచాయతీలు, మున్సిపాలిటీల అధికారాలకు సంబంధించిన రాజ్యాంగ ప్రకరణలు ఏవి?

1) 243 I, 243 Y
2) 243 J, 243 Z
3) 243 K, 243 ZA
4) 243 G, 243 W

32. ఏ ప్రకరణల ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పడుతుంది?

1) 243 K, 243 ZA
2) 243 I, 243 Y
3) 243 H, 243 X
4) ఏదీకాదు

33. ఏయే ప్రకరణల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పడుతుంది?

1) 243 H, 243 X
2) 243 I, 243 Y
3) 243 G, 243 W
4) 243 K, 243 ZA

34. పంచాయతీలు, మున్సిపాలిటీల ఆదాయ వనరులకు (పన్నులు, నిధులు) సంబంధించిన రాజ్యాంగ ప్రకరణలు ఏవి?

1) 243 K, 243 ZA
2) 243 J, 243 Z
3) 243 G, 243 W
4) 243 H, 243 X

35. పంచాయతీలు, మున్సిపాలిటీల ఖాతాల ఆడిట్‌కు సంబంధించిన రాజ్యాంగ ప్రకరణలు ఏవి?

1) 243 J, 243 Z
2) 243 H, 243 X
3) 243 J, 243 I
4) 243 K, 243 Z

36. వార్డు కమిటీలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం ఏది?

1) 73
2) 74
3) 73, 74
4) 42

37. కిందివాటిలో 73వ రాజ్యాంగ సవరణ చట్ట ముఖ్య అంశం ఏది?

1) వార్డు కమిటీల ఏర్పాటు
2) జిల్లా ప్రణాళికా కమిటీల ఏర్పాటు
3) మహానగర ప్రణాళికా కమిటీ ఏర్పాటు
4) ఏదీకాదు

38. పంచాయతీని నిర్వచించిన రాజ్యాంగ ప్రకరణ ఏది?

1) 243
2) 243 A
3) 243 B
4) 243 C

39. వార్డు కమిటీల ఏర్పాటుకు సంబంధించిన రాజ్యాంగ ప్రకరణ ఏది?

1) 243 S
2) 243 R
3) 243 T
4) 243 V

40. పంచాయతీ, మున్సిపాలిటీ సభ్యుల అనర్హతకు సంబంధించిన రాజ్యాంగ ప్రకరణలు ఏవి?

1) 243 S, 243 R
2) 243 O, 243 X
3) 243 N, 243 ZA
4) 243 F, 243 V

**41.** కింది ఏ ప్రకరణం దేశరాజధాని ప్రాంతమైన ఢిల్లీకి వర్తించదు?

1) 243 ZD 2) 243 ZC 3) 243 ZA 4) 243 ZB

**42.** స్థానిక స్వపరిపాలనా సంస్థల స్థాపన VIIవ షెడ్యూల్‌లోని ఏ జాబితా కిందికి వస్తుంది?

1) జాబితా I 2) జాబితా II 3) జాబితా III 4) జాబితా IV

**43.** గ్రామ పంచాయతీ ఏర్పాటును తెలియజేసేది ఏది?

1) ఆర్టికల్ 39 A 2) ఆర్టికల్ 40 3) ఆర్టికల్ 41 4) ఆర్టికల్ 42

**44.** స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించడానికి ప్రయత్నం చేసిన ప్రధాని ఎవరు?

1) రాజీవ్ గాంధీ 2) వి.పి. సింగ్ 3) పి.వి. నరసింహారావు 4) అందరూ

**45.** ఏ ప్రధాని కాలంలో ప్రభుత్వం పడిపోవడం వల్ల స్థానిక సంస్థలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులు రద్దు అయ్యాయి?

1) రాజీవ్ గాంధీ 2) వి.పి. సింగ్

3) పి.వి. నరసింహారావు 4) ఇందిరాగాంధీ

**46.** లోక్‌సభ ఆమోదించినప్పటికీ రాజ్యసభ వ్యతిరేకించడం వల్ల స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధ హోదా కల్పించడంలో విఫలమైన ప్రధాని ఎవరు?

1) వి.పి. సింగ్ 2) రాజీవ్ గాంధీ 3) మొరార్జీ దేశాయ్ 4) పి.వి. నరసింహారావు

**47.** కేంద్రంలో పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ఏ సంవత్సరంలో ఏర్పడింది?

1) 2002 2) 1992 3) 1993 4) 2004

**48.** కేంద్రంలో పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఎప్పుడు ఏర్పడింది?

1) 1985 2) 1992 3) 1993 4) 1986

**49.** పంచాయతీరాజ్ విధానం ద్వారా ఏ తరహా ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది?

1) ఒకే అంచెలో స్థానిక స్వతంత్ర ప్రభుత్వాన్ని కలిగిన గ్రామస్థాయి వ్యవస్థలు

2) రెండు అంచెల్లో స్థానిక స్వతంత్ర ప్రభుత్వాన్ని కలిగిన గ్రామ మండలస్థాయి వ్యవస్థలు

3) మూడు అంచెల్లో స్థానిక స్వతంత్ర ప్రభుత్వాన్ని కలిగిన గ్రామ, మండల, జిల్లాస్థాయి వ్యవస్థలు

4) నాలుగు అంచెల్లో స్థానిక స్వతంత్ర ప్రభుత్వాన్ని కలిగిన గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వ్యవస్థలు

**50.** 73వ రాజ్యాంగ సవరణ (1992) ప్రకారం..

1) గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ స్త్రీ, పురుషులకు ఉపాధి కల్పించడం

2) వ్యవసాయ పనులు లేని రోజుల్లో పురుషులకు ఉపాధి కల్పించడం

3) దేశంలో బలమైన పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేయడం

4) జీవించే హక్కు, స్వేచ్ఛ – స్వాతంత్ర్యాలు, సమానత్వ హక్కులను కల్పించడం ద్వారా ఎలాంటి వివక్ష లేకుండా ఉండటం

**51.** ఒక వ్యక్తి ఒకే సమయంలో..........

1) గ్రామ పంచాయతీకి పోటీ చేయవచ్చు

2) మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుడిగా పోటీ చేయవచ్చు (ఎంపీటీసీ)

3) జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడిగా పోటీ చేయవచ్చు (జడ్పీటీసీ)

4) పై మూడింటికీ పోటీ చేయవచ్చు

**52.** పంచాయతీ కాలపరిమితి (5 ఏళ్లు) ముగియడానికి 6 నెలల ముందుగా...

1) ఎలాంటి ఉప ఎన్నికను నిర్వహించకూడదు.

2) ఉప ఎన్నికను నిర్వహించవచ్చు.

3) ఉప ఎన్నికకు సంబంధించి కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారు.

4) ఉప ఎన్నికకు సంబంధించి పంచాయతీరాజ్ కమిషనర్ నిర్ణయం తీసుకుంటారు.

**53.** భారతదేశంలో గ్రామ పరిపాలన విషయంలో సరికానిది ఏది?

1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు అనేవి మన సమాఖ్య రాజ్యాంగంలో స్వతంత్రమైనవి కావు.

2) స్థానిక సంస్థల్లో 30% స్థానాలను స్త్రీలకు కేటాయించారు.

3) స్థానిక సంస్థలకు నిధులను ఒక కమిషన్ అందిస్తుంది.

4) స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఉంటుంది.

## జవాబులు

1-1; 2-2; 3-1; 4-2; 5-1; 6-1; 7-4; 8-3; 9-1; 10-2; 11-3; 12-4; 13-4; 14-1; 15-3; 16-1; 17-1; 18-1; 19-3; 20-4; 21-4; 22-1; 23-1; 24-2; 25-1; 26-1; 27-1; 28-2; 29-3; 30-2; 31-4; 32-1; 33-2; 34-4; 35-1; 36-2; 37-4; 38-1; 39-1; 40-4; 41-1; 42-2; 43-2; 44-4; 45-2; 46-2; 47-4; 48-1; 49-3; 50-3; 51-4; 52-1; 53-2.

రచయిత: షేక్ పీర్‌సాహెబ్